





# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం -10-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## కన్నుల పండువగా లాల్‌దర్వాజా బోనాలు

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి 118వ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం కనుల పండువగా కొనసాగాయి. మహిళా భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో బోనాలను తీసుకురాగా....యువకులు పోతరాజు వేషధారణలో భక్తులను విశేషంగా అలరించారు. శివసత్తుల చిందులతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. జోగినీలు మెట్ల బోనాలతో నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. తెల్లవారుజామున 3 గంటలకు జల్లి కడువా, 4 గంటలకు బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటలకు మాజీ మంత్రి టి.దేవేందర్ గౌడ్ తనయుడు వీరేందర్ గౌడ్ దంపతులు అమ్మవారికి దేవి మహాభిషేకాన్ని నిర్వహించి మొదటి బోనం సమర్పించారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన బోనాల సమర్పణ సాయంత్రం వరకు కొనసాగింది. బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డారు.








### యాదాద్రి భువనగిరి జిల్లాలో 54 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత..

## నలుగురు అరెస్టు

యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీగా మెఫెడ్రోన్ డ్రగ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీబీనగర్ పోలీసులు, ఎస్‌వోటీ యాదాద్రి-భువనగిరి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 27 కిలోల మెఫెడ్రోన్‌ను పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ.54 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో నలుగురిని అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందడంతో ఆగస్టు 8న కొండమడుగు గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వీఎ-49-జఔ-1313 నంబరు గల ఫార్చ్యూనర్ కారును ఆపి తనిఖీ చేయగా 27 కిలోల మెఫెడ్రోన్‌తోపాటు సుమారు 40 కిలోల అసిటోన్ లభించింది.

మిగతా 2లో

# రేషన్ బియ్యం అక్రమ రవాణా గుట్టురట్టు!

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు చేరాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారన్న సమాచారంతో, రంగంలోకి దిగిన సివిల్ సప్లై ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, పక్కా నిఘా పెట్టి భారీగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని పట్టుకున్నారు. ఈ ఘటనలో సుమారు 24 టన్నుల రేషన్ బియ్యం అధికారుల చేతికి చిక్కింది. బాలాపూర్, శంషాబాద్ పరిసర ప్రాంతాల నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి కర్ణాటక, గుజరాత్ తదితర రాష్ట్రాలకు తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం అధికారులకు అందింది. దీనితో ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు, రవాణా మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఓఆర్ఆర్‌పై అనుమానాస్పద వాహనాల కదలికలను పరిశీలిస్తూ, అక్రమ రవాణాదారుల కదలికలపై నిఘా కొనసాగించారు. సివిల్ సప్లై చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సి. శశిధర్ రాజు ఆదేశాల మేరకు, విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్లు పి. శ్రీశైలం, ప్రభాకర్ ఆధ్వర్యంలో, ప్రత్యేక బృందం ఓఆర్ఆర్‌పై నిఘా పెట్టింది. శంషాబాద్ వైపు నుంచి కర్ణాటక దిశగా వెళ్తున్న వాహనాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ క్రమంలో కేఏ 56-6653 నంబర్ గల లారీపై టాస్క్‌ఫోర్స్ బృందానికి అనుమానం వచ్చింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు లారీ కదలికలను గమనిస్తూ దానిని వెంబడించారు. సుమారు 10 కిలోమీటర్ల మేర లారీని ఛేజ్ చేసిన అనంతరం, వాహనాన్ని అడ్డుకుని తనిఖీలు చేపట్టారు. లారీని పూర్తిస్థాయిలో తనిఖీ చేయగా అధికారులు షాక్‌కు గురయ్యారు. అందులో సాధారణ సరుకు కాకుండా, పేదలకు ప్రభుత్వం అందించాల్సిన రేషన్ బియ్యం భారీగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో సుమారు 24 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు తేలింది. దీంతో బియ్యాన్ని, లారీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**కర్ణాటక రైస్ మిల్లుకేనా ఈ బియ్యం?**

అధికారులు లారీ డ్రైవర్ పసియుద్దీన్‌ను అదుపులోకి తీసుకుని, బియ్యం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారు? అనే కోణంలో వివరాలు సేకరించారు. విచారణలో ఈ బియ్యాన్ని కర్ణాటక రాష్ట్రంలోని చెడుగుప్ప రైస్ మిల్‌కు తరలిస్తున్నట్లు డ్రైవర్ వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. బాలాపూర్, శంషాబాద్ ప్రాంతాల నుంచి పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం ఎలా బయటకు వెళ్తోంది? ఈ అక్రమ రవాణా వెనుక అసలు సూత్రధారులు ఎవరు? బియ్యాన్ని సేకరించి ఇతర రాష్ట్రాల్లోని రైస్ మిల్లులకు తరలించే నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారు? అనే అంశాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక పెద్ద ముఠా ఉందా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కేవలం లారీ డ్రైవర్‌తోనే ఈ వ్యవహారం సాధ్యమయ్యే అవకాశం లేదని, బియ్యం సేకరణ నుంచి రవాణా వరకు మరికొందరి ప్రమేయం ఉండొచ్చన్న కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

**రేషన్ బియ్యం స్వాధీనం.. పోలీసుల అదుపులో డ్రైవర్..**

స్వాధీనం చేసుకున్న 24 టన్నుల రేషన్ బియ్యంతో పాటు, లారీ డ్రైవర్ పసియుద్దీన్‌ను తదుపరి విచారణ నిమిత్తం పటాన్‌చెరువు పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు, సివిల్ సప్లై ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. పేదలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యం అక్రమ మార్గాల్లో తరలిపోకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులు, బియ్యం ఎక్కడి నుంచి సేకరించారు, ఎవరికి సరఫరా చేస్తున్నారు, ఇతర రాష్ట్రాల్లో ఎవరెవరు ఈ వ్యవహారంలో భాగస్వాములుగా ఉన్నారన్న అంశాలపై, పూర్తి స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించే వారిపై, నిఘా మరింత పెంచాలని ప్రజలు కోరుతున్నారు. తాజాగా 24 టన్నుల బియ్యంతో లారీ పట్టుబడటం, ఈ అక్రమ రవాణా వ్యవహారం ఏ స్థాయిలో సాగుతుందనే ప్రశ్నలను తెరపైకి తెచ్చింది.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో 54 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత.. నలుగురు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసుల విచారణలో కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్‌లో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు మెఫెడ్రోన్‌ను అక్రమంగా తయారు చేసినట్లు వెల్లడైంది. అనంతరం దాన్ని కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల సమాచారంతో పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌లో తనిఖీలు నిర్వహించారు. డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత ల్యాబ్‌ను సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

**నలుగురి అరెస్టు**

అరెస్టయిన వారిలో మహారాష్ట్ర నాగ్‌పూర్‌కు చెందిన చేతన్ మధుకర్ మెష్రామ్ (49), అసోంలోని మారిగావ్‌కు చెందిన ముజామల్ హక్ (25), నాగ్‌పూర్‌కు చెందిన ఆకాశ్ అశోక్ గవాండే (31), హైదరాబాద్ చందానగర్‌కు చెందిన ఉపద్రష్ట రమణమూర్తి (65) ఉన్నారు. చేతన్ డ్రగ్ తయారీకి ఆర్గనైజర్‌గా, ఆర్థిక సహకారం అందించిన వ్యక్తిగా.. ముజామల్ హక్ తయారీ ప్రక్రియలో సహకరించిన వ్యక్తిగా.. ఆకాశ్ గవాండే అక్రమ రవాణాలో సహకరించిన వ్యక్తిగా.. రమణమూర్తి వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.

**మరో నలుగురి కోసం గాలింపు**

ఈ కేసులో ఎం.డి. అయూబ్ అలీ (అసోం), చందా ప్రదీప్ ఠాకూర్ (నాగ్‌పూర్), గోపాల్ సిర్పట్ పటేలియా (నాగ్‌పూర్), యేటుకూరి రామరాజు (పీర్జాదిగూడ, మేడిపల్లి) పరారీలో ఉన్నారు. వీరిలో అయూబ్ అలీ ల్యాబ్ ఏర్పాటు, ముడి పదార్థాల సమీకరణ, కెమిస్ట్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించినట్లు.. ప్రదీప్ ఠాకూర్, గోపాల్ పటేలియా డ్రగ్ పెడ్లర్లుగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. యేటుకూరి రామరాజు ల్యాబ్ యజమానిగా ఉన్నట్లు తెలిపారు.

**భారీగా స్వాధీనం**

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 27 కిలోల మెఫెడ్రోన్, 40 కిలోల అసిటోన్ లిక్విడ్, ఆరు సెల్‌ఫోన్లు, ఫార్చ్యూనర్ కారు, డ్రగ్ తయారీకి ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్, ఇతర పరికరాలు ఉన్నాయి. ఎన్‌డీపీఎస్ చట్ట నిబంధనలకు అనుగుణంగా, పంచుల సమక్షంలో చట్టపరమైన ప్రక్రియను పాటిస్తూ ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన నిందితులను కోర్టులో హాజరుపరిచారు. కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

**డ్రగ్స్‌పై కఠిన చర్యలు: ఎస్పీ**

జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అక్షాంశ్ యాదవ్ తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం అందరి బాధ్యతన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 732 మంది

హైదరాబాద్, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. పోలీసుల తనిఖీల్లో ఈ రెండు కమిషనరేట్లలో 732 మంది పట్టుబడ్డారు. రోడ్డు భద్రతను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా నగరంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వాహనదారులపై సిటీ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 7, 8 తేదీల్లో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 421 మంది వాహనదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. పట్టుబడినవారిలో 344 మంది ద్విచక్రవాహనదారులు , 37 మంది ఆటోరిక్షాలు , 40 మంది కార్లు, ఇతర భారీ వాహనాలు నడుపుతున్నవారు ఉన్నారని పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జీ నరేందర్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 311 మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. 238 మంది ద్విచక్రవాహనదారులు, 16 ఆటోలు, 56 కార్ల యజమానులు, 1 భారీ వాహనదారులపై కేసులు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

# నేడే సర్ ఆఖరు!

రాజధాని హైదరాబాద్ పరిధిలోని మూడు జిల్లాల (హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి) పరిధిలోని 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పారదర్శకమైన, పకా ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల యంత్రాంగం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (సర్) తుది దశకు చేరుకున్నది. సోమవారం (నేటి)తో సర్ ప్రక్రియ ముగియనుంది. అర్హులైన ప్రతి ఒకరికీ ఓటు హకు కల్పిస్తూనే... డూప్లికేట్, వలస వెళ్లిన, డబుల్ ఓట్ల ఏరివేతలో భాగంగా దాదాపు 42 లక్షలు చెల్లని ఓట్లను జాబితా నుంచి తొలగించనున్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. రాజధాని పరిధిలోని మొత్తం 1.14 కోట్ల ఓట్లలో డబుల్ ఓట్లు, నివాసం మారిన వారి పేర్లు, ఎన్యుమరేషన్ ఫారం సమర్పించని వారి వివరాలను క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు పకాగా పరిశీలించారు. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు సొంత ఊళ్లలోనూ, నగరంలోనూ రెండు చోట్లా ఓట్లు కలిగి ఉండటంతో నిబంధనల ప్రకారం పరిశీలించి జాబితాను సరిచేస్తున్నారు. ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితాను జీహెచ్ఎంసీ అధికారులు విడుదల చేయనున్నారు. ఇంకా ఎన్యుమరేషన్ ఫారం అందజేయని వారు వెంటనే ఆన్ లైన్ ద్వారా లేదా అధికారులకు సమర్పించి తమ ఓటు హకును భద్రపరుచుకోవాలని అధికారులు సూచించారు. ఏఎస్‌డీ ఓటర్లుగా ( ఏ-లేనివారు, ఎస్-వలస వెళ్లినవారు, డీ-మరణించినవారు) మూడు విభాగాల కింద తేల్చగా..నియోజకవర్గాల వారీగా రద్దయ్యే ఓటర్ల సంఖ్యను తేల్చారు. అత్యధికంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో అత్యధికంగా 45.68% డూప్లికేట్/చెల్లని ఓట్ల ఏరివేత (మొత్తం 2,54,030 ఓట్లలో దాదాపు 1.16 లక్షల ఓట్లు), అత్యల్ప తొలగింపులు ఇబ్రహీంపట్నంలో 21.43%, బహదూర్ పురాలో 22.38% చొప్పున మాత్రమే ఓట్లు రద్దు కానున్నాయని అంచనా.

## గాంధారి మైసమ్మకు కాంగ్రెస్ నేతల బోనాలు



**రామకృష్ణాపూర్ ఆగస్టు 9 (క్రైమ్ మిర్రర్):** ఆషాఢమాస బోనాల ఉత్సవాల్లో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాంధారి మైసమ్మ అమ్మవారి బోనాల పండగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ నేతృత్వంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్యాతనపల్లి పురపాలక పరిధితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో గత కొంతకాలంగా వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వంలో అమలవుతున్న ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన పేదలందరికీ అందేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన మున్సిపల్ సిబ్బంది, ఆలయ కమిటీ, పోలీసు యంత్రాంగానికి కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం

## మృతుని కుటుంబానికి తుమ్మల నరసయ్య సేవా సమితి ఆర్థిక సహాయం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూరు గ్రామంలో బత్తిని అంజమ్మ , మరణించారు వారి కుటుంబాన్ని పరామర్శించిన మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి నుండి 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల ఆనంద్, తుమ్మల సంతోష్ కుమార్, నల్ల రామచంద్రు,మాజీ సర్పంచ్ పోలేపాక చెన్నయ్య , పసల ఎన్నయ్య తుమ్మల నరసయ్య సేవాసమితి ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సంతోష్, సుంకి ఆనంద్, లోతుకుంట రాములు, ఎర్ర నరసింహ, కళ్లెం రాములు , పెద్ద సంఖ్యలో గౌడ్స్ పాల్గొన్నారు



# వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,ఆగస్ట్ 9:** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో బోనాల ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల



రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గొని శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడాలి సిపిఐ...

### కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి...

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 09(క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగాన్ని కాపాడి ప్రభుత్వ రంగ సంస్థల్ని పరిరక్షించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సిపిఐ పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు “బదలావ్ జరూరి” మార్పు రావాలి అని దేశవ్యాప్తంగా ఈనెల 6 నుండి 14 వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించాలని పార్టీ పిలుపు మేరకు నారాయణపురం మండల కేంద్రానికి ఆదివారం ప్రచార జాతర రావడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని నిర్వీర్యం చేసి బడా పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తున్నారని ఆయన ఆరోపించారు . యూనివర్సిటీలలో ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వ్యక్తులని ప్రొఫెసర్లుగా నియమించి ఈ దేశంలో విద్యా వ్యవస్థను చిన్న భిన్నం చేసి “వికసిత్ భారత్ పేరుతో” దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను ఊడదీసి యువతను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన మన దేశంలో పెట్రోలు డీజిల్ ధరలు, వంటగ్యాస్ ధరలు తగ్గించకుండా పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో అమెరికా దేశానికి తలొగ్గి వారు చెప్పిన వారి దగ్గరనే క్రూడ్ ఆయిల్ ధరలు కొనాలని మన దేశ సార్వభౌమాదికాన్ని అమెరికా దగ్గర తాకట్టు పెట్టారని కేంద్ర



ప్రభుత్వాన్ని విమర్శించారు అదేవిధంగా సెప్టెంబర్ 1 వ తేదీన ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించబోతున్నాం ఈ యొక్క సభకు మన ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి విద్యార్థి, యువకులు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ ప్రచార జాతలో పాల్గొన్న నాయకులు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ , సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ ప్రజానాట్యమండలి నాయకులు జగన్, పాండురంగారావు మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, కొత్తలాపురం సర్పంచ్ కురిమిద్ద వినోద , దుబ్బాక సంజీవ పందుల యాదగిరి , కొప్పు సుధాకర్ బైకని రాజు, రావుల ప్రశాంత్ కొర్ర లాలు, నల్లవెల్లి ముత్యాలు దుబ్బాక కిషన్ గడ్డం యాదయ్య , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ లో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 09(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జాతీయ యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్యానాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేకల ప్రమోద్ రెడ్డి యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. యువతను ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవ వైపు నడిపించడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేకల ప్రమోద్ రెడ్డి కేక్ కట్ చేసి కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు,



కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి, ఫౌండేషన్ ద్వారా పేదలు, నిరుపేద కుటుంబాలు, విద్యార్థులు, వృద్ధులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రజాసేవకు అంకితమైన వారి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ,నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,నియోజకవర్గ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిమ గల తల్లి.. మా తెల్లాపూర్ పోచమ్మ తల్లి

**భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల పండుగ..**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కొండకళ్ల మహేందర్ రెడ్డి**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 09:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని తెల్లాపూర్‌లో పోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలు, సంప్రదాయబద్ధమైన ఆచారాలతో ఘనంగా నిర్వహించారు. పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కొండకళ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు తెల్లాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి.

**బోనాలతో తరలివచ్చిన మహిళలు**


బోనాల పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ఆలయానికి చేరుకున్నారు. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. డప్పు చప్పుళ్లు, భక్తి గీతాలు, పోచమ్మ నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

**ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు**

తెల్లాపూర్ ప్రజల ఆరాధ్యదైవంగా కొలిచే పోచమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. తరతరాలుగా కొనసాగుతున్న బోనాల సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

బోనాల పండుగకు భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో వారికి



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. పూజా కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షించారు.

దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ శివ శంకర్తో పాటు కమిటీ సభ్యులు శ్రీధర్ గౌడ్, రమేష్ బాబు, రాం రెడ్డి, నర్సింహారెడ్డి, కళ్లెం కిషన్ రెడ్డి, ఖానాపురం అంజిరెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు అవసరమైన సహకారం అందిస్తూ బోనాల వేడుకలు విజయవంతంగా జరిగేలా కృషి చేశారు.

**ఐక్యతను చాటిన బోనాల పండుగ**

తెల్లాపూర్‌లో నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల పండుగలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా భక్తితో పాటు తమ ఐక్యతను చాటారు. మహిళల బోనాల ఊరేగింపుతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది. చిన్నారులు, యువత సైతం ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి.పోచమ్మ తల్లి ఆశీస్సులతో తెల్లాపూర్ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు. బోనాల పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులు, స్థానికులు, కమిటీ సభ్యులకు దేవాలయ కమిటీ చైర్మన్ కొండకళ్ల మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయ షెడ్డు నిర్మాణ దాతకు సన్మానం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 60వ డివిజన్ మీర్పేట్ పరిధిలోని కమలానగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, ఆలయ షెడ్డు నిర్మాణం చేపట్టిన దాతను స్థానిక నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ?ఆలయ పునఃప్రతిష్ఠ సమయానికి షెడ్డు వేయిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు గాను, వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ధర్మకర్త మాధరి రమేష్‌ను మీర్పేట్ కార్పొరేషన్ మదిరాజ్ మహాసభ అధ్యక్షులు పులకరం శివశంకర్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ఉదార మనస్సుతో సహకరించడం అభినందనీయమని



ఈ సందర్భంగా పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ దయానంద్ ముదిరాజ్, దేవాలయ అధ్యక్షులు కుమార్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# నేడు సంగారెడ్డిలో టి ఆర్పీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 09:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ తెలిపారు. సమావేశానికి జిల్లాలోని 29 మండలాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరుకానున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, మండలాల వారీగా పార్టీ నిర్మాణం, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల విస్తరణపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే పార్టీ జెండా, అజెండా, సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై భవిష్యత్ పోరాటాలు, పార్టీ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, ఉపాధ్యక్షుడు సుధాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు నవాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, బాలు పఠాన్ తదితరులు పాల్గొననున్నారు. 29 మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.





# ఘనంగా సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సశీస్థాన్ నారాయణపురం, ఆగష్టు 09(క్రైమ్ మిర్రర్):** సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నారాయణపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నారాయణపురం మండల అధ్యక్షుడు రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం, నారాయణపురం మండల యువజన కాంగ్రెస్ కమిటీ మండల వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిస్వార్థం గా ఎన్నో సేవ కార్యక్రమలు నిర్వహిస్తున్న కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని కోరారు... నారాయణపురం మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు

# బోనమెత్తి కదిలిన మహిళలు..

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ..**

**డప్పుల మోతలతో సందడి**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 09:** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో ఆదివారం బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను నెత్తిన పెట్టుకుని డప్పుల మోతల మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. కాలనీకి చెందిన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ మొక్కుల మేరకు కొబ్బరికాయలు, నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా మహిళల నృత్యాలు, డప్పుల మోతలతో కాలనీ మొత్తం సందడిగా మారింది. బోనాల వేడుకలతో ఓడీఎఫ్ కాలనీ పండుగ శోభను సంతరించుకుంది. అమ్మవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ప్రతి ఏటా నిర్వహించే బోనాల పండుగను ఈసారి కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో స్థానికుల్లో ఉత్సాహం నెలకొంది.



# ఎన్ టి ఆర్ నగర్ కిరాణా దుకాణంలో అక్రమ మద్యం విక్రయాలు

మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేసిన ఎల్బీనగర్ పోలీసులు



**క్రైమ్ మిర్రర్,ఎల్.బి. నగర్ ఆగస్ట్ 09:** కిరాణా దుకాణం ముసుగులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళను ఎల్.బి. నగర్ పోలీసులు గుర్తించి, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ ఎస్ హెచ్ ఓ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం ఎన్.టి.ఆర్. నగర్‌లోని మార్కెట్ లేన్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. దీంతో ఎల్.బి. నగర్ పోలీసులు అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్. నగర్, ఎల్.బి. నగర్‌కు చెందిన ఎన్. మహాలక్ష్మి (36) తన కిరాణా దుకాణంలో ఎలాంటి అనుమతులు లేకుండా వివిధ రకాల మద్యం సీసాలను విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్లు నిర్ధారించిన పోలీసులు.. వివిధ కంపెనీలకు చెందిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం మొత్తం విలువ సుమారు 12 లీటర్లుగా పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 1061/2026 నమోదు చేసి, తెలంగాణ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 34(ఏ)కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



# బొమ్మరెడ్డిగూడెంలో 10వ వారం శ్రమదానం

'మన గ్రామం--మన బాధ్యత'తో పరిశుభ్రతకు ప్రజల సహకారం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 09:** డాక్టర్ సుధాకర్ నాయక్, ×ూా, ఆదాయపన్ను శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బొమ్మరెడ్డిగూడెం గ్రామంలోని భవానీమాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద 10వ వారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్థులు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా శ్రమను అందించడమే శ్రమదానమని, దీని ద్వారా గ్రామ ప్రజల్లో ఐక్యత, సామాజిక బాధ్యత పెరుగుతాయని అన్నారు. పిచ్చి మొక్కల తొలగింపు, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలను ప్రతి ఆదివారం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 'మన గ్రామం--మన బాధ్యత' అనే భావనతో ప్రజలందరూ శ్రమదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ మూడ్ గోపాల్తో పాటు సుభాష్, మూడ్ రాములు, జాదావత్ సర్వన్, మెగావత్ రాములు, రూప్ల నాయక్, సంతోష్ మహారాజ్, విగేష్, కిషన్, మూడ్ నరేందర్, ఖోల మారుతి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా పలు అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలుచేసిన ఎం.ఎల్.ఏ సుధీర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ ,ఎల్బీనగర్,ఆగస్ట్ 09:** బోనాల పండుగ సందర్భంగా ఎల్‌బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి తో కలిసి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు అమ్మవార్ల దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీశ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాదర్‌గుల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం నాదర్‌గుల్ గ్రామంలోని సాయి వెంకటరమణ మెడికల్ అండ్ క్లినిక్ ఆవరణలో గ్లింట్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సీనియర్ నాయకులు పేతుల ఆనంద్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మారతి నర్సింగ్ రావు, మన్యుప్ రెడ్డి ప్రారంభించారు. గీతాంజలి కంటి ఆసుపత్రి డాక్టర్ శంకర్ సూరి మరియు వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 200కు పైగా గ్రామ ప్రజలు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు, కళ్ళద్దాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు అందించారు. కాటరాక్ట్ ఉన్న రోగులను ఉచిత ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా వల్లపు సుభాన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

# వయస్సుతో సంబంధం లేకుండా చేనేత కళాకారుల దంపతులకు చేయుత పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

చేస్తున్న పల్లెర్ల చేనేత సహకార సంఘం కార్యదర్శి గుర్రం శ్రీనివాస్



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘం కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో వయసుతో సంబంధం లేకుండా చేనేత వృత్తి మీద ఆధారపడిన చేనేత కళాకారుల దంపతులు ఇద్దరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి విజ్ఞప్తి చేశారు . చేనేత కళాకారుల దంపతులల్లో భర్తకి ఇచ్చి భార్యకి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . ఇద్దరూ సమానంగా చేనేత వృత్తి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న తరుణంలో ఇంటి యజమానికి మాత్రమే ఇస్తే సరిపోదని అన్నారు . మగ్గాన్ని ఇద్దరూ నేస్తున్నారు కాబట్టి వారి ఆరోగ్యాలు తొందరగా క్షీణించి పోయి అనారోగ్యాలకు గురిఅవుతున్నారని వారికి ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పిస్తే చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చినట్లు అవుతుందని అన్నారు . చేనేతకి గిట్టుబాటు లేక కుటుంబ పోషణ భారమై చేనేత కళాకారులు అప్పుల పాలు అవుతున్నారని తెలియజేస్తూ ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని చేనేత దంపతులు ఇద్దరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు .



బోనాల పండుగను పురస్కరించుకొని మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి కుటుంబ సమేతంగా బోనంతో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

# మండల బిఆరెస్ నాయకులు లాగ్గాని లక్ష్మీనారాయణ పరామర్శించిన మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు బోడుప్పల్ శ్రీకార ఆసుపత్రిలో గుండెపోటు కారణంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బిఆరెస్ మండల నాయకులు లగ్గాని లక్ష్మి నారాయణని బిఆరెస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని, వారికి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల నాయకులు లగ్గాని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యువతే.. కాంగ్రెస్ బలం

ప్రజా సమస్యల పరిష్కారంలో యువజన కాంగ్రెస్‌ది కీలక పాత్ర: ఎమ్మెల్యే బీఎల్ఆర్



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 9:** యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజ్జారుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముకగా నిలుస్తోందన్నారు. 1960లో ఆవిర్భవించిన యువజన కాంగ్రెస్.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు. దేశ, రాష్ట్ర స్థాయిల్లో ప్రజా పోరాటాలు నిర్వహించి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. యువత ప్రజా సమస్యలపై స్పందిస్తూ.. ప్రజలకు అండగా నిలవాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్, ఒకటో, రెండో పట్టణ అధ్యక్షులు కె. ఇంద్రకుమార్, ఎం.డి. మోయిజ్, పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ సికిందర్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, యువజన కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్వేదలో ఘనంగా బోనాల పండుగ



**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్ పల్లి మండలం పర్వేద గ్రామంలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అమ్మవారి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, డప్పుల మోతతో పర్వేద గ్రామం సందడిగా మారింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పర్వేద సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో పర్వేద గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# కేంద్ర విధానాలపై సీపీఐ ప్రచారం




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 9:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆగస్టు 6 నుంచి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న పాదయాత్రలు, ప్రచార యాత్రల్లో భాగంగా ఆదివారం మిర్యాలగూడ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్‌ను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న నిత్యావసర సరుకులు, డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. సార్వత్రిక విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయడంతో పాటు రైతులు, కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరారు. దేశంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, జిల్లా నాయకులు యాదగిరి, పోలేపల్లి విజయ్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యశ్వంత్, ధోనేటి వెంకన్న, కార్తీక్, దర్శనం వినయ్, పోస్టల్ రామయ్య, శ్రీనివాస్, నాగేందర్, రవి, వినయ్, దేవేందర్, ఎక్బాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బోనాల పండుగ సందర్భంగా మీర్ పేట్ లో శ్రీ సాయి కృపా నగర్ కాలనీలో వెలసిన శ్రీ మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్. **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

## మునుగోడులో ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మీ పుట్టిన రోజు వేడుకలు

బీసీ బాలికల గురుకుల హాస్టల్‌కు రిఫ్రిజిరేటర్ బహూకరణ



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మునుగోడులో ఘనంగా జరుపుకున్నారు.. నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి తన సొంత నిధులు 20వేల రూపాయలతో మండల కేంద్రంలోని తెలంగాణ బీసీ బాలికల గురుకుల హాస్టల్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినుల సౌకర్యార్థం రిఫ్రిజిరేటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థినుల విద్యతో పాటు వారి వసతి, ఆరోగ్యం, సౌకర్యాలపై కూడా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. అవసరమైన చోట తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి , మునుగోడు మండల మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, వార్డు సభ్యుడు పందుల గంగాధర్ మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ అన్వర్ పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మేకల దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

రైతులకు వెల్దండ పోలీసులు విజ్ఞప్తి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మేకల దొంగతనాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వెల్దండ పోలీసులు సూచించారు. వెల్దండ మండలంలోని పలుగు తండా కు చెందిన బాల్య అనే రైతుకు చెందిన 13 మేకలను శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కర్ణాటక రాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన బ్లూ కలర్ కారులో వచ్చిన వ్యక్తులు మేకలను దొంగిలించి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో మూడు రోజుల క్రితం చారకొండ మండలంలో కూడా మేకల దొంగతనం జరిగినట్లు పోలీసులు తెలిపారు. రెండు ఘటనల్లోనూ ఒకే వాహనం ఉపయోగించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని మేకలు, గొర్రెలు, పొట్టేళ్లు పెంచుతున్న రైతులు రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో పశువుల వద్ద కాపలా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలను గమనించాలని కోరారు. బ్లూ కలర్ కారు, బొలెరో తదితర వాహనాలు అనుమానాస్పదంగా కనిపించినా, గుర్తుతెలియని వ్యక్తుల సంచారం కనిపించినా వెంటనే వెల్దండ పోలీసులను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## కోమటిరెడ్డి లక్ష్మీకి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీ పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ లో తన నివాసంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు సాధారణంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శిగా గోరుపెల్లి మల్లారెడ్డి నియామకం



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు10/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గోరుపెల్లి మల్లారెడ్డిని ఆత్మకూరు(ఎం)మండల ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు . ఈ సందర్భంగా గోరుపెల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని , ప్రతి కార్యకర్తకి అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందిస్తానని అన్నారు . మండల నాయకుల సహకారంతో ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామని , కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామని అన్నారు .నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర , జిల్లా , మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు .

## యువతే కాంగ్రెస్‌కు బలం -- ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్సం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు కోరే మహేష్, ఎనుగు అరుణ్ కుమార్ రెడ్డి, వరికుప్పల మనోజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడు కొత్తపల్లి మల్లయ్య కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం అందించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపాడు గ్రామంలో శనివారం రాత్రి కొత్తపల్లి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ఆదివారం రోజు ప్రగడా సానుభూతితో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ 5,000 /రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు,మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్,మాజీ సర్పంచ్ ఫోరండ్ల లింగయ్య, బిఆర్ఎస్ నాయకులు గజ్జెల్లి శంకర్,లక్కర్సు సత్యనారాయణ, కొత్తపల్లి నరసింహ, కొత్తపల్లి పెంటయ్య, కొత్తపెల్లి సుధాకర్, గజ్జెల్లి మహేష్, గజ్జెల్లి పరుశరాములు, కోళ్ల పరుశరాములు, కొత్తపెల్లి యాదగిరి,కొత్తపల్లి శంకరయ్య, కొత్తపెల్లి గోవర్ధన్, కృష్ణమూర్తి, కొత్తపల్లి రాములు, కొత్తపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు మండల కేంద్రంలో 66వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ప్రజా సమస్యలపై పోరాడుతూ యువతను భాగస్వామ్యం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంలోనూ యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడె నగేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాష బోయిన పాపయ్య, కోసున కిష్టయ్య,పరకాల అంజయ్య,శ్రీరాముల ఋషి, కానుకుంట్ల యాదగిరి,బొంత అంజయ్య, బోడ శీను,మండల ఉపాధ్యక్షుడు భాష బోయిన నవీన్ యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి పలుసం మహేష్, ఎన్ ఎస్ వి జిల్లా కార్యదర్శి తొండల అనిల్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు గుండెగాని కిరణ్, ఎన్ఎస్యూఐ టౌన్ అధ్యక్షుడు లోడి మహేష్, వార్డు సభ్యులు బూడిద శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెట్టా రవి,ఎలిమినేటి మురళీకృష్ణ,తండ గోపీనాథ్, ఎలిమినేటి స్వామి,దిగోజు రమేష్ చారి,తవిటి రాజు, సూరారం శ్రీకాంత్,యస మురళి రెడ్డి,విద్యాసాగర్, కోరే మహేష్,ఎలిమినేటి స్వామి, పాశం మణికంఠ,బద్దుల వెంకన్న,గడ్డం హరీష్, బద్దుల లక్ష్మణ్, ఏనుగు అరుణ్, మల్లం సాయి,వరికుప్పల బన్నీ హరీష్ ప్రతినిధులు, వివిధ విభాగాల యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బస్సు బైకు డీ... ఒకరు మృతి..

**మృతుని తండ్రి దరఖాస్తు మేరకు దర్యాప్తు చేస్తున్నాం..**

**చందంపేట పి ఎస్ ఎస్సై....**

**చందంపేట టౌన్... ఆగస్టు 09 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...** ఆదివారం రోజు చందంపేట మండలం లో దేవరకొండ డిపో కంబాలపల్లి కి వెళ్లిన బస్సు , పొగిళ్ల గ్రామానికి చెందిన బైకు యాక్సిడెంట్ అయ్యాయని చందంపేట ఎస్సై తెలియజేశారు వివరాల్లోకి వెళితే... వాయిల పల్లి వజ్రమ్మ భర్త ఈదయ్య వయసు 50 సంవత్సరాలు కులం: మంగలి,గ్రామం పొగిళ్ల ఇచ్చిన దరఖాస్తు ఏమనగా తనకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె సంతానం కలరు అని తన పెద్ద కొడుకు పేరు ఆంజనేయులు, చిన్న కొడుకు శ్రీను, కుమార్తె లక్ష్మిలు కలరు. నా చిన్న కొడుకు శ్రీను వయసు : 38 సంవత్సరాలు అను నతడు ఈరోజు ఉదయం తన సొంత పనిమీద మల్లెపల్లి కి పోయి, తిరిగి ఇంటికి తన పల్సర్ బైక్ నెంబర్ ఝా 05 ఖీ ఖీ 6232 పై వస్తుండగా గుంతల తండా, సర్కిల్ తండాలకు మధ్య గల తెల్ల పలుగు గుట్ట వద్దకు వచ్చేసరికి అందాధ 11 గంటల 15



నిమిషాల సమయంలో పాత కంబాల పల్లి నుండి బయలుదేరిన ఆర్టీసీ బస్సు నెంబర్ ఝా 05 ౧ 0170 బస్సును నడుపుతున్న డ్రైవర్ ఎండి ఆలం తన యొక్క బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ, నా యొక్క కొడుకు నడుపుతున్న పల్సర్ బైకుకు ఎదురుగా టక్కరివ్వ గా నా కొడుకు అక్కడికక్కడే చనిపోయినాడు. బైకు కూడా డ్యామేజ్ అయినది. ఇట్టి సమయంలో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు కూడా చూసినారు. కావున విచారించి బస్సు డ్రైవర్ ఏం డి ఆలం పై తగిన చర్యలు తీసుకోమని దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.



# మారుమూల తండాలకు స్వచ్ఛమైన తాగునీటి భరోసా

**మాడుగుల మండలం పకీర తండాలో రూ.1.50 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మారుమూల తండాలు, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మాడుగుల మండలం పకీర తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 1.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛమైన తాగునీరు సౌకర్యం మాత్రమే కాదని, ప్రతి మనిషి ఆరోగ్యవంతమైన జీవితానికి అది ప్రాథమిక అవసరమని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం బాధాకరమని, ప్రతి తండా, ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన, రక్షిత తాగునీరు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పకీర తండా ప్రజలు తమ తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 1.50 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందిందంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదని, అక్కడి ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితం అందించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. అందులో స్వచ్ఛమైన తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. పకీర తండాతో పాటు నియోజకవర్గంలోని ప్రతి మారుమూల తండా, గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా తనవంతు కృషి చేస్తానని సుంకిరెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన చోట సేవ చేయడం, మాట ఇవ్వడం మాత్రమే కాకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తన లక్ష్యమన్నారు. గిరిజన తండాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ద్వారా సహకారం నిరంతరం కొనసాగుతుందని, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు.

**సీత్ల భవానీ పండుగ వేడుకల్లో పాల్గొన్న సుంకిరెడ్డి**

పకీర తండాలో ఘనంగా నిర్వహించిన సీత్ల భవానీ పండుగ వేడుకల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని తండా ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా తండా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలు సమాజానికి గొప్ప వారసత్వమని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తండా ప్రజలతో కలిసి సీత్ల భవానీ పండుగలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. తండా ప్రజల అభివృద్ధి, సంక్షేమంతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలకు కూడా తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని సుంకిరెడ్డి పేర్కొన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు సందర్భంగా పకీర తండా ప్రజలు మాట్లాడుతూ.. తమ తాగునీటి సమస్యను గుర్తించి వెంటనే స్పందించి శుద్ధమైన తాగునీటి సౌకర్యం కల్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాగునీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న తమకు ఇప్పుడు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద శ్రీను, ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్, మాజీ సర్పంచ్ పద్మ జగదీష్, వార్డు సభ్యులు బుజ్జి, రవి, లచ్చి, మాజీ వార్డు సభ్యులు భీక్య, రాజు, బీక్కి, మాడుగుల ఐక్యత ఫౌండేషన్ ఇన్‌చార్జి సూదిని జైపాల్ రెడ్డితో పాటు తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోసుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో చిట్యాల వైపు నుండి భువనగిరి వైపు పల్సర్ బైక్ పై వెళ్తున్న ముత్యాల శివ  తా/శీ భీమ లింగయ్య, వ., 35 సం.,లు, నీర్నేముల గ్రామం, రామన్నపేట మండలం నకు చెందిన వ్యక్తి ని భువనగిరి నుంచి చిట్యాల వైపు వస్తున్న లారీ నెంబర్ టిఎస్ 01 యుఏ 9494 నెంబర్ గల దాని డ్రైవర్ తన లారీ ని అతి వేగంగా, అజాగ్రత్త గా నడుపుతూ వచ్చి ఎదురుగా బలంగా ఢీకొట్టడంతో ముత్యాల శివ అను బైక్ పై వెళ్తున్న వ్యక్తి తలకు, కాళ్లకు మరియు ఇతర చోట్ల తగిలిన బలమైన రక్త గాయాలతో అక్కడికక్కడే సంఘటన స్థలంలోనే మృతి చెందడం జరిగినదని, ఇట్టి విషయంలో మృతిని తండ్రి అయిన ముత్యాల భీమ లింగయ్య  ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు  చేయనైనది. పోలీసులు తెలిపారు.

## దిర్శనపల్లిలో ఘనంగా ముత్యాలమ్మకు బోనాలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని దిర్శనపల్లి లో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకుని, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, చీరలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా ఉంటుంది మారాయి. మహిళలు, యువత, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల లింగయ్య, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రము లో ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.అనంతరం నిరుపేదలకు బ్రేడ్ ప్యాకెట్ లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి,మండల మాజీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..దేశ రాజకీయాలలో యువతే కీలకం అని కాంగ్రెస్ పార్టీ గుర్తించి, యువకులను గుర్తించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దరిపేల్లి వీరన్న, నకిరకంటి వెంకన్న, ఇమ్మరెడ్డి మహేష్ రెడ్డి,బండపల్లి సాగర్, చురకంటి చంద్రారెడ్డి, ఇరుగు కిరణ్, మద్దెల సురేందర్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, బంటు క్రాంతి కుమార్ సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర యూత్ నూతన కమిటీ ఎన్నిక

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ విఘ్నేశ్వర యూత్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టల మహేష్, ఉపాధ్యక్షుడిగా ఎండ్లపల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ముత్యం మహేష్, కోశాధికారిగా దానబోయిన గణేష్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ.. గ్రామంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిరుపేదలకు అండగా నిలుస్తామని తెలిపారు.



## కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

**సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్**



**హైదరాబాద్, ఆగష్టు 09(క్రైమ్ మిర్రర్):** సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్  కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి నీ  మునుగోడు శాసనసభ్యులు  కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్  కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, చండూర్ మున్సిపాలిటీ  కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు  కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి  సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్ లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి సుశీలమ్మ పౌండేషన్ ద్వారా పేద ప్రజలకు సేవ చేయాలని కోరారు.